Regd. No. H, 18.        విడి ప్రతి 0–30 పై.        శుక్రవారం 12-2-71

'నిర్మల'
డీలక్సు వక్కపొడి
పెండ్లిండ్లకు
ప్రత్యేకము
ట్రంకురోడ్డు – నెల్లూరు.
టెలిఫోన్: 795, 796.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43        సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి        సంచిక 6

వాసవీ ప్రొవిషన్ స్టోర్సు
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.
మీ యింటి ముంగిటిలో మీ నెలసరి
చిల్లర సామానంతా ఒకేసారి
వచ్చిపడుతుంది.
మీ పట్టీని పంపండి.
ఒకసారి పలుకరించండి.
టెలిఫోన్ : 917.


# పార్టీలు, నాయకులే– కార్యకర్తలు లేరు!

(మా హైదరాబాదు విలేఖరి)

1967 నాటికంటే ఈనాడు రంగంలో హెచ్చుమంది అభ్యర్థులు వున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత కూడా పరిస్థితి ఇలాగే వుంటుందనడంలో సందేహం లేదు. పూర్వంకంటే ఈ సారి రాజకీయ పార్టీల సంఖ్యకూడా హెచ్చుగాగా నాయకులు కూడా ఎక్కువగా వుంటారు. ఇలా పార్టీల్లో నాయకుల్లో హెచ్చుదల కనిపిస్తున్నా కార్యకర్తలు మాత్రం హెచ్చుగా కనిపించకపోవడం నేటి రాజకీయ పరిస్థితి ప్రత్యేకత. బహుశా ఇందువల్లనే ఎన్నికల తేదీ సమీపిస్తున్నప్పటికీ ఎన్నికల వాతావరణం ఇంకా ఎక్కడా కనిపించడంలేదు.

పూర్వంరోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు, భారత జాతీయ కాంగ్రెసుకు, కమ్యూనిస్టు పార్టీకి, సోషలిస్టు పార్టీకి అన్నింటికీ బాగా తర్ఫీదుపొందిన సేవాదళాలు, రాజకీయ చైతన్యం కలిగిన కార్యకర్తలబృందం వుండేవి. వీరి ద్వారా రాజకీయ పార్టీలు ప్రజల్లోకి చొచ్చుకొనిపోయి వారితో సన్నిహిత సంబంధం పెట్టుకొనడం, వారికి తమపార్టీ సందేశాన్ని వినిపించడం, వారి భావాలను ఇబ్బందులను తమపార్టీ నాయకత్వానికి తెలియజేయడం జరిగేది. ఐతే కాంగ్రెస్ సేవాదళాలు కార్యకర్తలు క్రమశిక్షణను ప్రదర్శించడం, రాజకీయ చైతన్యంతో ప్రజల్లో పనిచేయడం నిరంతర కృషికి తార్కాణంగా మాత్రం వుండేవారు కాదు. కాని కమ్యూనిస్టులు మాత్రం ఎప్పుడూ సుశిక్షితులై కార్యశీలత కలిగి వుండేవారు. ఈ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకికూడా సుశిక్షితులైన కార్యకర్తల కొరత ఏర్పడింది. అందుకే కమ్యూనిస్టులకు ప్రజలతో సాన్నిహిత్యం క్షీణించింది. పి రాజేశ్వరరావుగారో సుందరయ్యగారో పర్యటించినప్పుడు తప్ప, ఒకప్పుడు కమ్యూనిస్టుల పెట్టనికోటలుగా ప్రసిద్ధిచెందిన ప్రాంతాల్లోకూడా కమ్యూనిస్టు కార్యకర్తలు కనిపించరు. ఈ రోజుల్లో ఒక్క జనసంఘానికిమాత్రమే ఇలాంటి సుశిక్షితులైన సేవాదళ సభ్యులున్నారు. కాని వీరంతా కొన్ని పట్టణాల్లో, విద్యార్థులు

—కొరవ 12 వ పేజీలో



తమిళనాడులో అధికార కాంగ్రెస్ పది పార్లమెంటు సీట్లకు శాసనసభ స్థానాలన్నీ డి. ఎం. కె. కు దత్తం చేసింది. —వార్త.

ఉడుపులన్నిటినీ ధారబోసుకొని, మద్రాసు తలపాగాను సంపాదించుకున్నది కొత్త కాంగ్రెస్! —వ్యాఖ్య.


(శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

## నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం ఓటరుమహాశయులకు విజ్ఞప్తి



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్ రామ్‌గార్లచే నిర్ణయింపబడి, మన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, సివిల్ సప్లయిశాఖామంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డిగార్ల ఆశీస్సులతో నేను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయుచున్నాను.

గత పది సంవత్సరములుగా నెల్లూరు జిల్లాపరిషత్, ఆత్మకూరు పంచాయతిసమితి, జిల్లా హరిజనసేవకసంఘం మొదలగు సాంఘిక సేవాసంస్థలద్వారా ప్రజాసేవచేస్తూ, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికోసము నా శాయశక్తులా కృషి చేయుచున్నాను. మీ సంపూర్ణసహాయ సహకారములు నాకు అందజేసి, నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వమును సుస్థిరపరచవలసిందిగా మనవిచేసుకొంటున్నాను.



తమ పవిత్రమైన ఓటును **'ఆవు, దూడ'** గుర్తుపై ముద్రవేసి నన్ను గెలిపించప్రార్థన.

ఇట్లు, మీ అభిమానపాత్రుడు,
—డి. కామాక్షయ్యా.

(S pace Donated By: Vemareddy Ramachandra Reddy, M. L. A.)

